17 వ వసంతంలోకి సూర్య

రంగారెడ్డి-వికారాబాద్-మేడ్చల్

గురువారం 14 డిసెంబర్ 2023 పేజీలు : 8


## ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డికి శుభాకాంక్షలు



కందుకూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13): మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ద్వారా భారీ మెజార్టీతో గెలుపొందిన ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి కందుకూరు జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి ఆధ్వర్యంలో శుభాకాంక్షలు తెలిపారు. బుధవారం ఆమె నివాసంలో జడ్పీటీసీ జంగారెడ్డి, కందుకూరు మండలం పాత్రికేయులతో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## వారంలో 4 రోజులు గ్రామాల్లో పర్యటించాలి

### అధికారులకు ఆదేశించిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13): జిల్లా అధికారులందరూ వారానికి నాలుగు రోజులు క్షేత్ర స్థాయిలో పర్యటించి అభివృద్ధి పనులను పర్యవేక్షిం చాలని జిల్లా కలెక్టర్ సి. నారా యణ రెడ్డి అన్నారు. బుధవారం జిల్లా అధికారులతో టెలికా న్ఫరెన్స్ ద్వారా క్షేత్రస్థాయి పర్యటనలు, అటెండెన్స్ యాప్ హాజరు పై సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... జిల్లా అధికారులందరూ ప్రతివారం నాలుగు రోజుల పాటు క్షేత్రస్థాయిలో పర్యటించి అభివృద్ధి పనులను పర్యవేక్షించాలని సూచించారు. క్రింది స్థాయి అధికారులు పనిచేసే విధంగా చర్యలు చేపట్టి నిర్లక్ష్యంగా వ్యవహరించే అధికారులపై తగిన చర్యలు చేపట్టాలని, అప్పుడే పనులలో పురోగతి సాధించగలుగుతామని అన్నారు. ప్రతి శాఖలో సమయపాలన పాటిస్తూ విధులు సక్రమంగా నిర్వహించే విధంగా అటెండెన్స్ యాప్ ను పక్కాగా అమలు చేయాలన్నారు. అటెండెన్స్ యాప్ ద్వారా ఉద్యోగి హాజరును పరిగణించడం జరుగుతుందని, దీని ఆధారంగానే జీతాలు చెల్లించాలని అధికారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించే సిబ్బందిపై చర్యలు చేపట్టాలని, ఇక నుండి అటెండెన్స్ యాప్ ను సమీక్షించడం జరుగుతుందన్నారు.

## జిల్లాలోని ఆర్ఓలు, ఈఆర్ఓలు ఫామ్-7, ఫామ్-8 దరఖస్తులను పరిశీలించాలి

### జిల్లా కలెక్టర్ భారతి హొలీకేరీ



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13) : పార్లమెంట్ ఎన్నికలు సమీపిస్తున్నందున జిల్లాలోని ఆర్ఓలు, ఈఆర్ఓలు ఫామ్-7, ఫామ్-8 దరఖస్తులను పరిశీలించాలని జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరీ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృాఎత జిల్లా కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో రెవెన్యూ అధికారులతో పార్లమెంట్ ఎన్నికలు, ధరణి, జి.ఓ. 59 తదితర అంశముల పై జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. శాసన సభ ఎన్నికల్లో అర్బన్ ప్రాంతంలో ఓటింగ్ శాతం తగ్గినందున ఓటరు జాబితాను క్షుణ్ణంగా పరిశీలించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఓటరు జాబితాలో ఏవైనా లోటుపాట్లు ఉంటే సవరించుకోవాలని సూచించారు. ఓటరు జాబితాలో పేర్లు తొలగించిన వాటి విషయంలో సమగ్రంగా ఇంటింటి సర్వే చేపట్టి పరిశీలన జరిపించాలని, డూప్లికేషన్ లు లేకుండా చూడాలని అన్నారు. ఫామ్-8 ద్వారా మార్పులు చేయాలని సూచించారు. ప్రస్తుతం ఉన్న పోలింగ్ కేంద్రాలను క్షేత్రస్థాయిలో పరిశీలిస్తూ, ఇంకనూ ఎక్కడైనా కొత్త పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉంటే ప్రతిపాదనలు పంపాలని సూచించారు. ముఖ్యంగా 1450 పైచిలుకు ఓటర్లు కలిగిన చోట కొత్త పోలింగ్ కేంద్రాల ఏర్పాటు కోసం ప్రతిపాదించాలని తెలిపారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో తక్కువ ఓటింగ్ జరిగిన పోలింగ్ స్టేషన్లను గుర్తిస్తూ, అందుకు గల కారణాలను అన్వేషించాలని సూచించారు. ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం కాకుండ కాపాడవలసిన బాధ్యత రెవెన్యూ అధికారుల పైన ఉందని తెలిపారు. ప్రజావాణిలో ధరణికి సంబంధించిన దరఖాస్తులు అధిక మొత్తంలో పెండింగ్ లో ఉన్నాయని, వాటిని వెంటనే పరిష్కరించాలని, ధరణిలో చేసేటప్పుడు తప్పులు జరగకుండా చూసుకొవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ధరణిలో భూ సమస్యలపై దరఖస్తు చేసుకునేటప్పుడు సరియైన ఫారంలో నింపేల సూచించాలని, ఈ విషయం మీ సేవ వారికి కూడా తెలపాలన్నారు. ప్రభుత్వ భూములలో ఖాళీగా ఉన్న స్థలాలలో జి.ఓ.59 కింద రెగ్యులరైజ్ చేస్తున్నట్లు పిర్యాదులు వస్తున్నాయని, తప్పు చేసినట్లు తన దృాఎష్టికి వస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. జనన, మరణ ధృాఎవీకరణ పత్రాల జారీలో అలసత్వం వహించరాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, ఆర్డీఓలు, తహాశీల్దారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## నవాబ్‌పేట్ బస్టాండ్‌లో సౌలతులు నిల్

**-సమస్యల వలలో నవాబ్ పేట్ ఆర్టీసీ బస్టాండ్ -నిత్యం వందల సంఖ్యలో ప్రయాణికులు ఇబ్బందులు**



నవాబ్ పేట్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 13): అధ్వానంగా ఆర్టీసీ బస్టాండ్ల పరిస్థితి తయారైందని చెప్పుకోవచ్చు.కనీస వసతులు కల్పించాల్సిన సంబంధిత శాఖ అధికారులు అందులో విఫలమయ్యారని ప్రయాణికుల నుండి ఆరోపణలు వినిపిస్తున్నాయి.వికారాబాద్ జిల్లా నవాబుపేట,బంట్వారం, ధరూర్, మొదలైన బస్టాండ్ ఆవరణలో పిచ్చి మొక్కలతో పాటు.చెత్త చెదరంతో నిండి ఉండడంతో పరిసరాల పరిశుభ్రతపై పరిశుద్ధంపై ఎంత బాగా అధికారులు చొరవ తీసుకుంటున్నారనేది దీనిని చూస్తేనే అర్ధమవుతుంది. ప్రయాణికులకు కనీసం తాగునీరు లేక పోవడం ఒకవైపు అయితే మరో వైపు మహిళల అవస్థలు అయితే వర్ణతీతం.మరుగుదొడ్లు మూత్రశాలలు కూడా లేని పరిస్థితి.నిత్యం అటు శంకర్ పల్లి , ఇటు వికారాబాద్. వెళ్లే ఆయా గ్రామాల ప్రజల నుండి ఆదాయం వస్తున్న కూడా బస్టాండ్ లో సౌకర్యాలు కల్పించడంలో సంబంధిత శాఖ అధికారులు విఫలమవుతున్నారని వినికిడి వినిపిస్తోంది.మరుగుదొడ్ల మూత్రశాలలు ఉన్న నీటి సరఫరా లేదు.మరుగుదొడ్లకు తలుపులు కిటికీలు లేని దుస్థితి.కుక్కలు, పశువులు సంచరించడంతో పాటు బస్టాండు ప్రాంతం పిచ్చిమొక్కలు పెరిగి మొత్తం దుర్గంధం దుర్వాసనతో పక్కనే ఉన్నటువంటి పాఠశాలలో విద్యార్థులు అనారోగ్యానికి గురవుతున్నట్లు తల్లిదండ్రులు చెప్పుకొస్తున్నారు.ప్రయాణికులు. చుట్టుపక్కల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అలాగే బస్టాండ్ వద్ద ఉన్న స్కూల్స్.ఉండడం వల్లవ పిల్లలు అనారోగ్యానికి గురవుతున్నారు.

**ఆదాయం పైనే ఆశ..సౌకర్యాల కల్పన ఎక్కడ**

ఆర్టీసీ అధికారులకు ఆదాయంపైన ఉన్న ధ్యాస.. సౌకర్యాల కల్పనపైన లేదని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు కొన్ని ఏండ్ల క్రితం నిర్మించినా ఈ ఆర్టీసీ బస్టాండ్ పలు ప్రభుత్వాలు మారిన జిల్లాలో బస్టాండ్ల పరిస్థితి మాత్రం మారడం లేదనే చెప్పవచ్చు.పెద్దగా సదుపాయాలు కల్పించడంలో అధికారులు విఫలమయ్యారని అర్థమవుతుంది.ఇకనైనా అధికారులు, ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని. బస్టాండులో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రయాణికులు కోరుతున్నారు.

**బస్టాండ్‌లో సదుపాయాలు కల్పించాలి: నర్సిములు**

నవాబ్ పేట్ బస్టాండ్‌లో సరైన వసతులు లేవు.ఇతర ప్రాంతా లకు వెళ్లడానికి వచ్చే ప్రయాణి కులు ఇబ్బంది పడుతున్నారు. బస్టాండ్‌లో కనీ సం తాగునీటి వసతి కూడా లేదు.ఏళ్ల క్రితం ఏర్పాటు చేసిన వసతులే తప్ప కొత్తగా చేసిందేమిలేదు. ఆదాయం ఉన్నా ఆర్టీసీ అధికారులు ప్రయాణికులకు వసతులు కల్పించకపోవడం విచార కరం. ప్రజాప్రతినిధులు,అధికారులు బస్టాండ్ అభివృద్ధి, విస్తరణలో చొరవ తీసుకోవాలి.

**ప్రతిపాదనలు పంపాం**

బిక్షనాయక్ (వికారాబాద్ ఆర్టీసీ డిపో మేనేజర్): నవాబ్ పేట్ బంట్వారం, ధరూర్ ఆర్టీసీ బస్టాండ్లలో సౌలతుల కోసం ఉన్నత అధికారులకు ప్రతి పాదనలు పంపాం. ఉన్నతాధికార నుండి అనుమతులు వచ్చాక టెండర్ వేసి మరుగుదొడ్లు ఉపయోగంలోకి తీసుకువస్తామన్నారు. నిధులు మంజూరైన వెంటనే సౌకర్యాలు,పరిసరాలను పరిశుభ్రం చేయిస్తామని పేర్కొన్నారు.



వికారాబాద్ డిఎం బిక్షా నాయక్

## నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తా

- షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
- ఎమ్మెల్యే ప్రభుత్వ క్యాంపు కార్యాలయంలో ప్రత్యేక పూజలు



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13) : కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని, ప్రజలు నమ్మి తనను ఎమ్మెల్యేగా గెలిపించారని, నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తూ వారి రుణం తీర్చుకుంటానని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. మిగతా 2లో



# గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి



## – కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్

షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13) : గ్రామీణ తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కార్మిక సంక్షేమ సంఘం రాష్ట్ర కన్వీనర్ పినపాక ప్రభాకర్ అన్నారు. నిరవధిక సమ్మెను కార్మిక సంక్షేమ సంఘం నేతలు సందర్శించి మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా పినపాక ప్రభాకర్ మాట్లాడుతూ.. తపాలా ఉద్యోగులు గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సేవలు అందజేస్తున్నారని, అలాంటి ఉద్యోగులకు అండగా ఉండాల్సిన అవసరముందన్నారు. 2016లో 7వ పే కమీషన్‌ను అమలు చేయకుండా మరలా కమలచంద్ర కమీషన్‌ను వేశారన్నారు. కమలచంద్ర కమీషన్ చాలా బాగా అధ్యయనం చేసి కార్మికుల సేవలను గుర్తించిందని, ఆ రిపోర్టును దాచి కేంద్ర ప్రభుత్వం చోద్యం చూస్తుందన్నారు. తక్షణమే రిపోర్టును బహిర్గతం చేసి అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బాలరాజు, శివాజీనాయక్, విక్రంరెడ్డి, జమీల్, సువర్ణ, మోగిలయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నిస్వార్థంగా ప్రజలకు సేవ చేస్తా

**మొదటిపేజీ తరువాయి...** షాద్‌నగర్ ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ విజయం సాధించాక అధికారిక క్యాంపు కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డి, జెడ్పీటీసీలు తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, వెంకట్‌రాంరెడ్డి, మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొంకళ్ల చెన్నయ్య, చల్లా శ్రీకాంత్ రెడ్డి, అందె మోహన్‌లతో పాటు పలువురితో కలిసి ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వేదికగా ప్రజలకు స్వచ్ఛమైన పాలన అందజేస్తామని, కాంగ్రెస్ పాలనలో అందరికీ న్యాయం జరుగుతుందన్నారు. ఎమ్మెల్యేగా మాత్రమే కాకుండా కుటుంబ సభ్యుడుగా షాద్‌నగర్ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో నందిగామ ఎంపీపీ ప్రియాంక, కొత్తూరు మాజీ ఎంపీపీ శివశంకర్‌గౌడ్, బాల్‌రాజ్‌గౌడ్, బాబర్‌ఖాన్, సింగారం సుదర్శన్, శ్రీశైలం, రాజు, నీరటి వాసు, సతీష్, నర్సింగ్‌రాజ్, జగదీశ్, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కసిరెడ్డికి అందుగుల సర్పంచ్, కాంగ్రెస్ నాయకుల సత్కారం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13): కల్వకుర్తి ఎమ్మెల్యేగా ఎన్నికైన కసిరెడ్డి నారాయణరెడ్డిని బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించినట్లు మాడ్గుల మండలం అందుగుల గ్రామ సర్పంచ్ అందుగుల జయలక్ష్మిరాజు తెలిపారు. ఈ మేరకు హైద్రాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసానికి అందుగుల గ్రామపంచాయతి వార్డుసభ్యులు, కాంగ్రెస్ నాయకులతో కలిసి చేరుకొని కసిరెడ్డి నారాయణరెడ్డిని శాలువాలతో సత్కరించి పూలమొక్కను బహుకరించి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందని సర్పంచ్ వివరించారు. ఎమ్మెల్యేను సత్కరించినవారిలో వార్డు సభ్యుడు రడంపల్లి రమేష్, కాంగ్రెస్ నాయకులు దామర్ల వెంకటయ్య ప్రజాపతి, అందుగుల వెంకటయ్య ప్రజాపతి, మల్లేష్, కొప్పుల మహేష్ గౌడ్, ఊరే కృష్ణయ్య, అశోక్, పిల్లి మోహన్ తదితరులున్నట్లు సర్పంచ్ జయలక్ష్మిరాజు పేర్కొన్నారు.

# ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 13): కందుకూరు మండలం కొత్తగూడలో అయ్యప్ప మహా పడిపూజ ఘనంగా నిర్వహించారు. కొత్తగూడ గ్రామానికి చెందిన బొక్క సురేందర్‌రెడ్డి గురుస్వామి నివాసంలో గురుస్వాముల ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ మహోత్సవం అంగరంగవైభవంగా నిర్వహించారు. పూజమహోత్సవానికి పెద్ద ఎత్తున అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొని అయ్యప్ప నామసర్మరణ, భజన పాటలు, భక్తి గీతాలను అలరించారు.బొక్క సువర్ణ, అంజిరెడ్డి నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు, భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా ఖానాపూర్ బాప్టి చర్చ్‌లో 32 వ వార్షికోత్సవాలు



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13) : ఖానాపూర్‌లో బాప్టి చర్చ్ 32 వ వార్షికోత్సవ వేడుకులను ఘనంగా నిర్వహించారు. సంఘ పాస్టర్లు రెవరెండ్ కే.డెవిడ్ ప్రకాష్, రెవరెండ్ మల్లెల ప్రభాకర్, సంఘ కమిటీ అధ్యక్షులు రామేశ్వరం నర్సింహ్మ, వైస్ ప్రెసిడెంట్ పెద్దపులి శంకర్, సెక్రటరీ పెద్దపులి కిషన్, ట్రెజరర్ రామేశ్వరం దేవదాస్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరుపుకున్నారు. ముఖ్య అతిథులుగా బాప్టిస్ట్ చర్చ్ హైదరాబాద్ నుంచి రెవరెండ్ పాస్టర్ సోలోమోన్ రాజు, ఓసీపీఎం కన్వీనర్ డేవిడ్ చిన్నప్పలు తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13) :

బహుసార్ క్షత్రియ రంగరాజు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాఃక్షలు తెలిపారు. నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ లక్ష్మీబాయి ఆధ్వర్యంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

## భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

నాచారం, మేజర్‌న్యూస్ :భూగర్భ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే. మల్లాపూర్ డివిజన్ పరిధిలోని అశోక్‌నగర్‌లో 17 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ పనులకు కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శంకుస్థాపన చేశారు.

# కల్వకుర్తి ముఖద్వారం కడ్తాల్‌లో ఎమ్మెల్యే కసిరెడ్డికి ఘనస్వాగతం

★పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వాగతం పలికిన కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ శ్రేణులు ★కడ్తాల్, మైసిగండిల్లో బాణాసంచా కాల్చి కసిరెడ్డికి గజమాలలతో సత్కారం







కడ్తాల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13):ఎమ్మెల్యేగా గెలుపొంది తొలిసారిగా నియోజకవర్గానికి విచ్చేసిన కసిరెడ్డి నారాయణరెడ్డికి బుధవారం కల్వకుర్తి నియోజకవర్గ ముఖద్వారమైన కడ్తాల్‌లో కాంగ్రెస్, యూత్ కాంగ్రెస్ శ్రేణుల ఆధ్వర్యంలో ఘన సత్కార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐసిసి కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి, నాగర్‌కర్నూల్ జడ్‌పి వైస్ చైర్మన్ ఠాగూర్ బాలాజీసింగ్, ఐక్యతా ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి, టిపిసిసి సభ్యులు ఆయిళ్ళ శ్రీనివాస్‌గౌడ్, డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాట నర్సింహ్మముదిరాజ్, ఎంపిపి దేపావత్ కమ్లీమోత్యానాయక్, మాడ్గుల జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, మాజీ ఎంపిపి సూధిని రాంరెడ్డిలతో కలిసి కడ్తాల్‌కు చేరుకున్న ఎమ్మెల్యేకు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున బాణాసంచా కాల్చి గజమాలతో సత్కరించారు. అంతకుముందు స్థానిక జాతీయ రహదారి పక్కన ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా మండల పరిధిలోని మైసిగండిలో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డికి ప్రజలు, పార్టీ శ్రేణులు ఘనంగా స్వాగతం పలికి గజమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యులు ఎం.డి జహంగీర్‌బాబా, వాసుదేవ్‌పూర్ మాజీ సర్పంచ్ పాత్లావత్ నరేందర్‌నాయక్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు హీరాసింగ్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు భాస్కర్‌రెడ్డి, జహంగిర్ అలి, జవహర్ నాయక్, కడ్తాల్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు రామచంద్రనాయక్, తులసిరామ్ నాయక్, బాలరాజ్, బిక్షపతి, నరేష్ నాయక్, చంద్రనాయక్, బిచ్చు నాయక్, మల్లేష్ గౌడ్, సర్పంచ్ శంకర్, రాజేష్ , రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్టీ కార్పొరేషన్ లబ్ధిదారులకు మంజూరైన బోర్ మోటార్ ప్రారంభం

కడ్తాల్ మండల పరిధిలోని చెంచులకు ఎస్టీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన బోర్ మోటార్లను ఎంపిపి దేపావత్ కమ్లీమోత్యానాయక్, ఎంపిడిఓ రామకృష్ణనాయక్, కడ్తాల్ సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహ్మరెడ్డి, మాజీ సర్పంచ్ వేణుగోపాల్ తదితరులతో కలిసి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మైసిగండి మాజీ సర్పంచ్ మాధారం శేఖర్‌గౌడ్, నాయకులు యాదగిరిరెడ్డి, వివిధ గ్రామాల ఎంపిటిసిలు, నాయకులు పాల్గొన్నారు.

# కుత్బుల్లాపూర్‌లో కబ్జాలను అరికట్టాలి

● సి.పి.ఐ డిమాండ్ ● అదనపు కలెక్టర్
విజయేందర్ రెడ్డికి వినతి పత్రం అందజేత



వినతి పత్రం అందజేస్తున్న నాయకులు

మేడ్చల్ ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ నియోజకవర్గ రెవెన్యూ పరిధిలో కబ్జాదారులు బాహాటంగా విచ్చల విడిగా వందల ఎకరాల ప్రభుత్వ భూమిని కబ్జాచేస్తున్నారని, వీటిపై అధికారులకు వినతి పత్రాలు సమర్పించినా కట్టడాలను అరికట్టలేకపోతున్నారని సీపీఐ కుత్బు ల్లాపూర్ నియోజకవర్గ నాయకులు ఆందోళన వ్యక్తం చేశారు. బుధవారం మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డిని కలిసి వినతిపత్రం సమర్పిం చారు. అనంతరం వారు మీడియాకు వివరాలు వెల్లడిస్తూ... కుత్బుల్లాపూర్ నియోజక వర్గ స్థాయిలోని అన్ని మండలాల్లో వందలాది ఎకరాల ప్రభుత్వ భూమి అన్యాక్రా ంతం అవుతున్నదన్నారు. మునిసిపల్ చీఫ్ సెక్రెటరీ అక్రమాలను గుర్తించి, కూల్చివేతలకు ఆదేశించినా అధికారులు కూల్చటం లేదనీ అసంతృప్తిని వ్యక్తం చేశారు. గాజుల రామరంలోని స్టేట్ ఫైనాన్స్ కార్పొరేషన్ సర్వే నెంబర్: 326, 307లకు సంబందించి దేవేందర్ నగర్, మిథిలా నగర్, బాలయ్య బస్తి, రావినారాయణ రెడ్డి నగర్ భూములు మొత్తం అన్యాక్రాంతం అయ్యాయని, సర్వే నెంబర్: 12లో అప్పటి కలెక్టర్ ఎం.వి.రెడ్డి హరితహారం కార్యక్రమంలో మొక్కలు నాటితే, దానిని కూడా కబ్జా చేశారని, సురారంలో విశ్వకర్మ కాలనీ భూములు కూడా కబ్జా గురవుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. జగదిగిరి గుట్ట 348/1 లో దేవాదాయ భూమి, రాజీవ్ గృహకల్ప భూములు కబ్జాకు గురవుతున్నాయని, అక్రమ కట్టడాలు వెలుస్తున్నాయని వాటిని వెంటనే కూల్చివేయ్యాలని కోరారు. అలాగే, బాచుపల్లి మండల పరిధిలోని ప్రభుత్వ భూములు, చెరువులు, కుంటలు ఎదేచ్చగా కబ్జా చేస్తుంటే కాపాడవలసిన రెవెన్యు అధికారులు కళ్ళప్పగించి చూస్తున్నారూ తప్ప చర్యలు తీసుకోవడం లేదని సి.పి.ఐ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

అదేవిధంగా, నిజాంపేట్ లోని మధురా నగర్, అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద గతంలో మున్సిపల్ కార్పొరేషన్ కమిష నర్‌గా వున్న గోపి వెజిటేబుల్ మార్కెట్ కోసం కేటాయించిన స్థలాన్ని ఇప్పుడు కొంత మంది కబ్జా చేస్తున్నారనీ కూడా వారు వెల్లడించారు. ఇలా, మండల పరిధిలోని జర్నలిస్ట్ కాలనీ వద్ద సర్వే నెంబర్: 344, నిజాంపేట్ సర్వే నెంబర్: 87లో అనేక చోట కబ్జాలకు గురవుతున్నాయని, అయినా అధికారులు పట్టించు కోడం లేదన్నారు. ఇవి కాకుండా, ప్రభుత్వ భూమి సర్వే నెంబర్: 90, సర్వే నెంబర్: 94 లను ప్రవేటు భూమి పత్రాలతో కబ్జాలు చేస్తున్నారు. ఇలా ఎక్కడ పడితే అక్కడ పర్మిషన్ లేకుండా షెడ్లు వేస్తున్నా నిజాంపేట్ రాజీవ్ గృహకల్పలో బస్ స్టాప్‌ను కబ్జా చేసి, పర్మిషన్ లేకుండా బహుళ అంతస్తుల భవనాలు కడుతు న్నా మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు కనీసం అటు వైపు కన్నెత్తి చూడలేద న్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ రామ కృష్ణ రావును కలిసి ఈ విషయం పై మాట్లాడానికి ప్రయత్నం చేసినా కనీసం ఒక్క సారి కూడా సమయం ఇవ్వలేదు వారు విమర్శించారు. ప్ర భుత్వ భూముల కబ్జాలకు ఇలాగే కొనసాగితే పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని, ప్రజా దర్బార్‌లో ఈ కబ్జాలపై పిర్యాదు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సి.పి.ఐ నియోజక వర్గ కార్యదర్శి ఉమా మహేష్, బాచుపల్లి కార్యదర్శి శ్రీనివాస్, జిల్లా కార్యవర్గ సభ్యులు హరినాథ రావు, మండల కోశాధికారి సదానందం, ఏఐటీయూసీ కార్యదర్శి శ్రీనివాస్, స్థానిక నాయకులు కె.మహేష్, కె.నాగేశ్వర్‌లు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి

● జడ్పిటీసి రాందాస్ నాయక్ ● మల్కాపూర్‌లో
అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకై భూమి పూజ



అంబేత్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ నిర్వహిస్తున్న దృశ్యం

చౌడపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్క రు కృషి చేయాలని జెడ్పీటీసీ రాందాస్ నాయక్ అన్నారు. బుధవారం చౌడాపూర్ మండల పరిధిలోని మల్కాపూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహ ప్రతిష్టాపనకై భూమి పూజా నిర్వహించారు. ఈ సందర్భంగా రాందాస్ నాయక్ మాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమాజంలో మానవ మనుగడకు,సమాజ అభ్యున్నతికి అవసర మైన హక్కులను కల్పించడం జరిగిందని,ఆ మహనీయుని యొక్క అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయ సాధనకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుధాకర్ రెడ్డి, తెలంగాణ పంచాయతీరాజ్ ఛాంబర్ రాష్ట్ర కార్యదర్శి మందిపాల్ వెంకట్, చౌడపూర్ మండల అంబేద్కర్ యువజన సంఘాల అధ్యక్షుడు అశోక్, గురుదేవ రెడ్డి, మల్లేష్, తిరుపతయ్య, లక్ష్మణ్, గోవర్ధన్, మల్లయ్య, రాజు తదితరులు పాల్గొన్నారు.

## క్రైస్తవ సత్కారానికి దరఖాస్తుల ఆహ్వానం

★ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి ఎండి. ఖాసిం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం క్రిస్మస్ వేడుకల నిర్వహణలో భాగంగా అర్హులైన అభ్యర్థులను సంస్థలను గుర్తించి, సత్కరించేందుకు నిర్ణయించిం దని జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మహమ్మ ద్ ఖాసిం అన్నారు. ఇందుకు గాను అర్హులైన క్రైస్తవ అభ్యర్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్టు ఆయన వెల్లడించారు. సామాజిక సేవారంగం, వైద్య సేవలు, విద్యాబోధన, సాహిత్యం, కళలు, క్రీడా రంగాలలో విశేషమైన సేవలందించిన క్రైస్తవుల నుంది దరఖాస్తులు ఆహ్వానిస్తు న్నట్టు ఆయన పేర్కొన్నారు. 30 ఏళ్లకు పైబడి సేవ కార్యక్రమాలు నిర్వహిస్తున్నటు వంటి క్రైస్తవ సంస్థలు దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుచేసుకునే అభర్ధులు, సంస్థలు తమ నామినేషన్లను నిర్ణీత నమూనాలో డిసెంబర్ 13 నుంచి 15వ, తేదీ లోపు జిల్లా మైనారిటీ సంక్షేమ కార్యాలయం, రూం నెంబర్ : ఖి – 2, ఇంటిగ్రేటెడ్ కలెక్టర్ కాంప్లెక్స్ అత్తాయిపల్లి శామీర్పేట లో సమర్పించాలన్నారు. దరఖాస్తు ఫారములు  టీటీట్బీ.టఛిఝుజఛి.జీ అంతర్జాలంలో గాని, సంబంధిత తెలంగాణ రాష్ట్ర క్రైస్తవుల అల్ప సంఖ్యాక వర్గాల ఆర్థిక సహాయ సంస్థ, చింతలబస్తి, ఖైరతాబాదు, హైదరాబాద్ నుండి గాని, మేడ్చల్ జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ కార్యాలయంలో గాని పొందవచ్చున్నారు. అదనపు సమాచారం కోసం 040–23391067(మహమ్మద్ ఖాసిం)జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి మేడ్చల్ – మల్కాజిగిరి జిల్లాను సంప్రదించవచ్చుని పేర్కొన్నారు.

## ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలి

★ కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః పరిగి నియోజకవర్గ ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాలని కాంగ్రెస్ జిల్లా యువ నాయకులు కుమ్మరి స్వామి అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని విలేకరులతో ఆయన మాట్లాడుతూ.. విద్యావంతు డుగా, డాక్టరేట్ గా, విద్యాసంస్థల చైర్మన్, వైద్యుడుగా పేరున్న పరిగి నియోజకవర్గం శాసనసభ సభ్యుడు రామ్మోహన్ రెడ్డికి మంత్రివర్గంలో చోటు కల్పించాల న్నారు. గత కొన్ని సంవత్సరాల నుంచి కాంగ్రెస్ పార్టీ కి, పరిగి నియోజకవర్గం ప్రజలకు సేవచేస్తూ తెలంగాణ ఉద్యమంలో ప్రాణానికి సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహారదీక్ష చేసి వికారాబాద్ జిల్లాను జోగులా ంబ గద్వాల్ జోన్ నుంచి చార్మినార్ జోన్ లో విలీనం చేయుటకు పట్టువదలని విక్రమార్కుడిగా పోరాటం చేసిన ఎమ్మెల్యే డాక్టర్ రాంమోహన్ రెడ్డి కచ్చితంగా రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో స్థానం ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా వికారా బాద్ జిల్లా డీసీసీ అధ్యక్షుడుగా జిల్లాలో ఉన్న నాలుగు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు విజయం సాధించడంలో కృషి చేశారని అన్నారు.

# విద్యార్థులు లక్ష్య సాధనకై నిరంతరం శ్రమించాలి

● బిపిఎం డైరెక్టర్ డా.అనుపమ శెట్టి ● క్విజ్ పోటీలలో
విజేతలైన విద్యార్థులకు బహుమతుల ప్రధానం



శామీర్‌పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః లక్ష్యసాధనకై విద్యార్థులు నిరంతరం అంకుటిత దీక్షతో శ్రమించాలని బయోకాన్ ఫౌండేషన్ మిషన్ డైరెక్టర్ డాక్టర్: అనుపమ శెట్టి ఉద్బోధించారు. బుధవారం శామీర్‌పేట మండలం తుర్కపల్లి పరిధిలోని సమీకృత పరిశోధన, అభివృద్ధి, తయారి సేవల సంస్థల (సింజన్ ఇంటర్నేషనల్ లిమిటెడ్) వారు విద్యార్థులను ప్రోత్సహించేందుకై పెద్ద ఎత్తున క్విజ్ పోటీలను నిర్వహించారు. ఈ క్విజ్ పోటీల్లో శామీర్‌పేట జడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 7వ తరగతి విద్యార్థిని సునీత, 6వ తరగతి విద్యార్థి వెంకటేశ్ అలాగే హైదరాబాద్ పరిధిలోని వివిధ 150 ప్రభుత్వ పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొన్నారు. ఈ క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు సింజన్ సంస్థ వారి తరపున ముఖ్యఅతిథి డాక్టర్: అనుపమ శెట్టి ప్రోత్సహక క్యాష్ బహుమతులను ప్రధానం చేశారు. డాక్టర్ అనుపమ శెట్టి ప్రోత్సహక క్యాష్ బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో శామీర్పేట విద్యార్థులు సునీతకు రూ. 15 వేలు, వెంకటేశ్ కు రూ. 12 వేలను అందజేశారు. ఈ కార్యక్రమంలో సింజన్ సం స్థ ప్రతినిధులు సురేం దర్రెడ్డి, ఇదేప్రసాద్, రాఖీ, అద్వానీగౌతమ్, ఆగస్త్య ఇంట ర్నేషనల్ ఫౌండేషన్ సీఈఓ నవం, నీతిన్దేసాయి తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్ర సచివాలయాన్ని సందర్శించిన కాంగ్రెస్ నాయకులు



రాష్ట్ర సచివాలయంలో కాంగ్రెస్ నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః తెలంగాణ రాష్ట్ర సచివాలయా న్ని కుల్కచర్ల మండల కాంగ్రెస్ నాయకులు బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆశయాలకు అనుగు ణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇక్కడి నుండే విధివిధానాలు అమలు చేస్తాడు అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షుడు భీంరెడ్డి, మండల అధ్యక్షుడు బి ఎస్ ఆంజనేయులు, బ్లాక్ టు అధ్యక్షుడు భరత్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, జిల్లా నాయకులు కనకం మోగులయ్య, కుమ్మరి స్వామి, జోగు వెంకటయ్య గౌడ్, నాయకులు కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## 19న కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు

–పార్కింగ్ ఫీజు వసూలు హక్కు వేలం పాట



వికారాబాద్ రూరల్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13)ః శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవస్థానం అనంతగిరి వికారాబాద్ నందు ఒక సంవత్సరం అనగా 2024–01–01 నుండి 2024–12–31 వరకు (కార్తీక మాసం మినహాహించి) కొబ్బరికాయ లు అమ్ముకోవడం మరియు సంవత్సరం మొత్తం పార్కింగ్ ఫీజు వసూలు హక్కుకై ఈనెల 19న వేలం పాట నిర్వహించడం జరుగుతుందని ఆలయ ధర్మకర్త ఎన్. పద్మనాభం, ఆలయ ఈఓ నరేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల రూ. 1 లక్షల డిపాజిట్ చేసి పాల్గొనాలన్నారు. హక్కు పొందని వారికి డిపాజిట్ వాపసు ఇవ్వడం జరుగుతుందన్నారు.

# గ్రామపంచాయతీలకు పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలి

-నెలల తరబడి గ్రామాభివృద్ధికి బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్న సర్పంచ్‌లు

-బీసిలకున్న 32శాతాన్ని 42శాతానికి పెంచాకే స్థానిక ఎన్నికలు జరుపాలి

-మంత్రి సీతక్కతో సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్



కొత్తూరు, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13): గ్రామపంచాయతిల అభివృద్ధికి గత ప్రభుత్వాల హాయం నుండి రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేసేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవచూపాలని కొత్తూర్ మండలం ఎస్.బి.పల్లి సర్పంచ్, సర్పంచ్‌ల ఫోరమ్ జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ అంబటి ప్రభాకర్ కోరారు. అభివృద్ధి పనులు పూర్తిచేసి నెలల తరబడి బిల్లులు రాక గ్రామాలలో సర్పంచ్‌లు ఆందోళనకు గురవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం , తెలంగాణ సర్పంచ్‌ల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు భూమన్నయాదవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లతో కలిసి తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, రూరల్ డెవలప్‌మెంట్, శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్కను కలిసి సర్పంచ్‌లు ఎదుర్కొంటున్న సమస్యను వివరించినట్లు అంబటి ప్రభాకర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ప్రభుత్వ ఆదేశాలు, మార్గదర్శకాల మేరకు అభివృద్ధి పనులు జరిగాయి కానీ బిల్లులు మాత్రం అంద లేదన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన ప్రస్తుత తరుణంలో సర్పంచ్‌ల ఇబ్బందులను గుర్తించి పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని, అంతేగాకుండ పెండింగ్ బిల్లులు విడుదల చేశాకే స్థానిక ఎన్నికలు జరిపేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్కను కోరినట్లు తెలిపారు. అదే విధంగా బీసిలకు ప్రస్తుతమున్న 32 శాతం వాటాను 42శాతానికి పెంచేలా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్ళాలని మంత్రికి విన్నపించినట్లు అంబటి ప్రభాకర్ తెలిపారు. మంత్రిని కలిసి విన్నపించినవారిలో జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచ్‌లు ఉన్నట్లు ఆయన వివరించారు.

# స్థానిక సంస్థలలో రిజర్వేషన్‌లు మార్పు చేయాలి

పంచాయతిరాజ్ శాఖ మంత్రి సీతక్కకు వినతిపత్రం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( డిసెంబర్ 13): తెలంగాణ రాష్ట్రంలో స్థానిక సంస్థలైన గ్రామ పంచాయతీలకు పాలన జన వరి 31తో ముగియనుండడంతో గత ప్రభుత్వం తీసువచ్చిన రిజర్వేషన్ తొలగించి, స్థానిక సంస్థలకు నూతన రిజర్వేషన్‌ల మార్పు తీసుకరావాలని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి సీతక్కను వినతిపత్రం అందజేశారు. బుధవారం రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం నేదునూర్ గ్రామానికి చెందిన గ్రామ ప్రజలు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు పంచాయతీ రాజ్ వ్యవస్థ ఏర్పడినప్పటినుండి 2 పర్యాయాలు బలహీనవర్గాలకు (బి.సీ),1 సారి షెడ్యూలు కులాలు(ఎస్సీలకు) రిజర్వేషన్ అవకాశం వచ్చిందని పేర్కొన్నారు. అప్పటి నుండి జనరల్ రిజర్వేషన్ వస్తుందని, గత బీఆర్ఎస్ ప్రభుత్వం సర్పంచ్ రిజర్వేషన్ 10 సంవత్సరాలుగా నిర్ణయించారన్నారు. గ్రామంలో బీసీ,ఎస్సీ జనాభ ఎక్కువ ఉన్నందున రాజకీయంగా బడుగుబలహీన వర్గాలకు ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం తీసుకున్న 10 సంవత్సరాల రిజర్వేషన్ జీవో అమలు కాకండా జనాభ ప్రాతి పదికన పాత పద్దతిలో రిజర్వేషన్లు అమలు చేయాడానికి కృషి చేయాలని మంత్రిని కోరినట్లు గ్రామస్తులు తెలిపారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీనివాస్, వార్డు సభ్యులు ఎగిరిశెట్టి నర్సింహ, మాజీ వార్డు సభ్యులు ఇంద్రకంటి రవిందర్ గౌడ్, అంకగళ్ళ కుమార్, రాములు, సాటు మైసయ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టణంలో కాంగ్రెస్ పార్టీ విజయోత్సవ ర్యాలీ









ఆమనగల్లు, మేజర్ న్యూస్ డిసెంబర్ 13 కల్వకుర్తి నియోజకవర్గం ఎమ్మెల్యేగా కసిరెడ్డి నారాయణరెడ్డి ఎన్నికైన సందర్భాన్ని పురస్కరించుకొని బుధవారం ఆమనగల్లు మండలంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. కడ్తాల్ మండల కేంద్రం నుండి ఆమనగల్లు వరకు జాతీయ రహదారిపై నిర్వహించిన ర్యాలీలో ఏఐసిసి కార్యదర్శి వంశీ చందర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, నాగర్ కర్నూల్ జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, టిపిసిసి సభ్యులు శ్రీనివాస్ గౌడ్ ,ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి లు ఓపెన్ టాప్ జీవునుంచి ప్రజలకు అభివాదం చేస్తూ ర్యాలీ ముందుకు సాగినది. ఈ సందర్భంగా ర్యాలీలో పార్టీ శ్రేణులు గజమాలలతో స్వాగతం పలుకగా ఆలయాలలో వారు ప్రత్యేక పూజలు చేసి.రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్. మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. ర్యాలీ ముందు డిజె సౌండ్ ల మధ్య పార్టీ శ్రేణులు బాణాసంచాలు కాలుస్తూ నృాఎత్యాలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కేక్ లను కట్ చేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించిన నియోజకవర్గ ప్రజలకు, పార్టీ నాయకులకు, కార్యకర్తలకు నేతలు కృాఎతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమాలలో ఎంపీపీలు కమ్లి, అనిత విజయ్,నాయకులు రామ్ రెడ్డి, కసిరెడ్డి మాధవి, శ్రీనివాస్ రెడ్డి, యాట నరసింహ, కిషన్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, జగన్ ,గుర్రం కేశవులు, మంగ్లీ రాములు తలకొండపల్లి మాజీ ఎంపీపీ లక్ష్మీదేవి రఘురాములు, శెట్టిపల్లి సర్పంచ్ గోదాదేవి సత్యం కృాఎష్ణ నాయక్ ఖాదర్ శివలింగంసతీష్ విజయ్ రాథోడ్ తాళ్ల రవి పూసల సత్యం మెకానిక్ బాబా వర్థాల శ్రీను దివ్యాంగుల సంఘం నాయకులు శంకర్ సుక్క వెంకటయ్య వివిధ మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఉధ్యమనేత బాలాజీసింగ్‌కు ఎమ్మెల్సీగా అవకాశమివ్వాలి

-తెలంగాణ మలిదశ ఉధ్యమంలో కీలకభూమిక పోశించిన బాలాజీసింగ్‌కు బిఆర్ఎస్‌లో 10యేండ్లు గడిచినా సరైన గుర్తింపు కరువైంది -వందలాది మంది ఉధ్యమకారులు, ప్రజాప్రతినిధులతో బిఆర్ఎస్‌ను వీడి కాంగ్రెస్‌లో చేరిన బాలాజీ కల్వకుర్తి, అచ్చంపేటలో పార్టీ అభ్యర్థుల విజయానికి కృషి -బాలాజీసింగ్‌కు స్థానిక సంస్థలు, ఎమ్మెల్యే కోటా లేదా గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా అవకాశం కల్పించేలా పార్టీ అధినేతలు చొరవచూపాలి : అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13): తెలంగాణ రాష్ట్ర సాధనకు జరిగిన మళిదశ ఉధ్యమంలో కీలకభూమిక పోశించి కల్వకుర్తిలోని గ్రామ గ్రామాన ఉధ్యమానికి ఊపిరిపోసిన ఠాగూర్ బాలాజీసింగ్‌కు అప్పటి టిఆర్ఎస్, ప్రస్తుత బిఆర్ఎస్‌లో పదేండ్లు గడిచినా తగిన గుర్తింపు కరువైందని మాడ్గుల మండలం అందుగుల సింగిల్‌విండో డైరెక్టర్ కొప్పుల జగన్‌గౌడ్ అన్నారు. రెండు దేశాల గ్రీన్ కార్డులను రద్దుచేసుకొని స్వరాష్ట్ర సాధనకు సొంత ఆస్తులు సైతం త్యజించి ఉధ్యమకారులు, ఉధ్యమానికి అండగా నిలిచిన ఆయనకు సముచిన స్థానం దక్కకపోవడంతో వందలాది ఉధ్యమకారులు,బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి ఢిల్లీలో ఏఐసిసి అధ్యక్షులు మల్లికార్జున్‌ఖర్గె, ఏఐసిసి నేత రాహుల్‌గాంధీల సమక్షంలో బాలాజీసింగ్ కాంగ్రెస్‌లో చేరడం జరిగిందని జగన్‌గౌడ్ వివరించారు. ఈమేరకు బుధవారం తెలంగాణ మళిదశ ఉధ్యమకారులు సిద్ధగోని రమేష్‌గౌడ్‌తో కలిసి జగన్‌గౌడ్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి, అచ్చంపేటల్లో కాంగ్రెస్ అభ్యర్థులు కసిరెడ్డి నారాయణరెడ్డి, డాక్టర్ వంశీకృష్ణలతో పాటు నాగర్‌కర్నూల్, కొల్లాపూర్ నియోజకవర్గాల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయంలో ఠాగూర్ బాలాజీసింగ్ కీలక భూమిక పోశించినట్లు తెలిపారు. ఉధ్యమనేత ఠాగూర్ బాలాజీసింగ్ కృషిని కాంగ్రెస్ అధిష్టానం గుర్తించి స్థానిక సంస్థలు, ఎమ్మెల్యే కోటాలో గాని, గవర్నర్ కోటాలో గాని శాసనమండలి సభ్యులుగా అవకాశం కల్పించాలని సింగిల్‌విండో డైరెక్టర్ జగన్‌గౌడ్ కోరారు.

# సామాజికసేవలో ముందుంటా : మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 13) ః సామాజికసేవలో ముందుంటానని చేవెళ్ల మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజ్ అన్నారు. బుదవారం చేవెళ్ల పట్టణ కేంద్రంలోని నల్ల పోచమ్మ ఆలయ ప్రాంగణంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు కావడి తిరుపతిరెడ్డి సహకారంతో సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... సామాజిక సేవలో ముందుంటామని, గుడి,బడి, ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం పాటుపడుతామన్నారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, నాయకులు శివశంకర్‌రెడ్డి, సాయి, చాకలి ప్రశాంత్, రజక సంఘం నాయకులు అనంతయ్య, రాజేష్, శ్రీనివాస్, జంగయ్య, వై.శివకుమార్, కృష్ణ, మంగలి వెంకటేష్, అనిల్, రవి, చింటు, రాజు, కుమార్ తదితరులు ఉన్నారు.

# చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్‌కి ఘన స్వాగతం

## శుభాకాంక్షలు తెలిపిన తూముకుంట కాంగ్రెస్ నాయకులు



షామిర్ పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కు తూముకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. బుధవారం గడ్డం వివేక్‌హైదరాబాద్ నుండి చెన్నూరు నియోజకవర్గ పర్యటన వెళుతున్న సందర్భంగా తూంకుంట మున్సిపల్ పరిధిలోని మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హకీంపేట్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ కి ఘన స్వాగతం పలికి,పుష్ప గుచ్చాలు అందజేసి, శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలో వివేక్ పాల్గొన్నారు. ఆలయ పండితులు అమ్మవారి ఆశీస్సులు,తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఎమ్మెల్యే గడ్డం వివేక్ మాట్లాడుతూ... ప్రజలకు కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని,కెసిఆర్ రాక్షస పాలన అంతమొందించాలన్న ఆకాంక్ష నెరవేరిందని అన్నారు.తెలంగాణ రాష్ట్రముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మేము ఎన్నికల ప్రచారంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండింటిని అమలు చేశామని, మిగతా హామీలను కూడా అమలు చేస్తామన్నారు.అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీ ఐదు లక్షల నుండి 10 లక్షల వరకు పెంపు చేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో తూంకుంట మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భీమిడి జైపాల్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి బాలేష్,టిపిసిసి కార్యదర్శి మహిపాల్ రెడ్డి,తూంకుంట మున్సిపల్ కౌన్సిలర్ మధుసూదన్ రెడ్డి,మాజీ వైస్ ఎంపీపీ లక్ష్మీనారాయణ,మాజీ ఉపసర్పంచ్ లు శంకర్ గౌడ్,బిక్షపతి,మున్సిపల్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు మురళి గౌడ్, యాదగిరి, మోహన్ రెడ్డి, మున్సిపల్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ కార్యదర్శి మురళి గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ అనుబంధ సంఘాలు బీసీ సెల్,కిసాన్ సెల్, మైనార్టీ సెల్, యువజన కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మీ నారాయణ, ధర్మారెడ్డి, జాఫర్, జగదీష్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ రాంచందర్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ అధికార ప్రతినిధి మల్లేష్ యాదవ్, మున్సిపల్ కాంగ్రెస్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు గురు ప్రసాద్, మున్సిపల్ కాంగ్రెస్ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి దర్శన్ గౌడ్, మున్సిపల్ కాంగ్రెస్ బీసీ సెల్ కార్యదర్శి పాండు గౌడ్, వార్డుల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిక్షపతి, రామస్వామి, జగన్, గౌతమ్ గౌడ్, బల్వంత్ రెడ్డి, వార్డుల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రావణ్, నరేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మల్లేష్, ఆదినారాయణ,గౌస్ పాషా, ప్రదీప్, సత్యనారాయణ, యాదగిరి, దయానంద, మల్లేష్ గౌడ్, రవీందర్ గౌడ్, జగన్, కిరణ్, యూత్ కాంగ్రెస్ నాయకులు శేశాంత్(బన్నీ)సాయి కృష్ణ, శ్రీకాంత్, వెంకటేష్, నవీన్, సతీష్, శ్రావణ్, మధురెడ్డి, బాను, అమర్, చరణ్, నవీన్, రంజిత్, నాగ తదితరులు పాల్గొన్నారు.



# పత్తి దిగుబడిని పెంచాలి : కోఆర్డినేటర్ టి. లక్ష్మణ్



రైతులతో మాట్లాడుతున్న కోఆర్డినేటర్ టి. లక్ష్మణ్

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13)ః ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, వ్యవసాయ పరిశోధనా స్థానం, ఏరువాక కేంద్రం, తాండూర్ వారి ఆధ్వర్యంలో సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కాటన్ రీసెర్చ్ వారి ప్రత్యేక ప్రాజెక్టులో భాగంగా పూడూరు మండలంలోని అధిక సాంద్రత పత్తి సాగు చేసిన విష్ణువర్ధన్ రెడ్డి పొలంలో క్షేత్ర ప్రదర్శన నిర్వహించడం జరిగినదని ఏరువాక కేంద్రం కోఆర్డినేటర్ టి. లక్ష్మణ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ... గత కొన్ని సంవత్సరాలుగా పత్తి దిగుబడి నిలకడగా ఉందని, దీనిని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైతులకు సూచించారు. అదేవిధంగా అధిక సాంద్రత పత్తి ఆవశ్యకతను రైతులకు వివరించారు. నవంబర్ నెలలో ఇటువంటి క్షేత్ర ప్రదర్శనలు చింతాలపల్లి, మేడిపల్లి మరియు గట్టుపల్లి గ్రామాలలో కూడా నిర్వహించడం జరిగినదని తెలియజేశారు. ఈ పద్ధతిలో పంట కాలం త్వరగా పూర్తయి జనవరి మాసంలో రెండో పంటగా పెసర, మినుములు వేసుకొని రైతులు అదనపు ఆదాయాన్ని పొందవచ్చునని రైతులకు వివరించారు. అలాగే సరైన దూరం వరసల మరియు మొక్కల మధ్యన 90 – 15 సెంటీ. మీటర్ల దూరంతో విత్తుకోవచ్చని వివరించారు. తర్వాత డాక్టర్ బి. వెంకటేష్ (వై.పి-2) అధిక సాంద్ర పత్తిలో ఎరువులు, కలుపు మరియు నీటి యజమాన్యం గురించి క్లుప్తంగా వివరించారు. ఆ తర్వాత ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త సి. యమున మాట్లాడుతూ... పత్తిలో ఆశించే వివిధ రకాల చీడపీడలైన గులాబి రంగు పురుగు యాజమాన్యంలో భాగంగా, రైతులు పురుగును ఆశించిన పువ్వులను గుర్తించి సరైన మందులను పిచికారి చేయాల్సిందిగా సూచించారు. అలాగే పత్తిలో ఆశించే తామర పురుగులు, తెల్ల దోమ పచ్చ దోమ, పిండి నల్లి మరియు కాయ తొలుచు పురుగుల సమగ్ర యాజమాన్య చర్యలను రైతులకు వివరించా. అధిక సాంద్రత పత్తిలో ఆశించే తెగుళ్ళైన వేరు కుళ్ళు తెగులు, ఎండు తెగులు, తలమాడు తెగులు, ఆకుమచ్చ తెగుళ్ళ లక్షణాలు, వాటి యజమాన్య చర్యలను రైతులకు వివరించారు. లింగాకర్షణ బుట్టలు మరియు పసుపు రంగు జిగురు అట్ట ముక్కల ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామల రైతులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



పత్తిని పరిశీలిస్తున్న అధికారులు

# బిఎల్‌వోలతో అత్యవసర సమావేశం

- పార్లమెంట్, ప్రాథమిక, సర్పంచుల ఎన్నికలకు సన్నాదం
- తాసిల్దార్ తారా సింగ్ వెల్లడి



తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః నూతన ఓటరు నమోదు అంశంలో లింగ నిష్పత్తి తక్కువ కాకుండా ప్రత్యేక శ్రద్ధ వహించి నూతన మహిళా, పురుషుల, ఓటర్ల నమోదు విస్తృతంగా జరిగేలా చూడాలని తాండూర్ తహసిల్దార్ తారా సింగ్ అన్నారు. బుధవారం తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో బిఎల్‌వోల, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అర్హత గల ప్రతి ఒక్క ఓటర్‌ను ఎన్రోల్మెంట్ చేయించాలన్నారు. అలాగే పిల్లలకు మాక్ పార్లమెంట్ కండక్ట్ చేయాలని ఎతికల్ ఓటింగ్ గురించి అవగాహన కల్పించాలని ఈవీఎం ద్వారా ఓటు హక్కు నమోదు గురించి కూడా తెలియపర్చాలన్నారు. రాబోయే పార్లమెంట్, సర్పంచ్ ఎంపీటీసీ జెడ్పిటిసిల ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో తాండూర్ మండలపరి ధిలో ఓటరు టర్న్ ఔట్ పెరిగే దిశగా అవగాహన కార్యక్రమాల నిర్వహణకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, ప్రజలలోకి ఎన్నికల కమిషన్ సందేశం విస్తృతంగా వెళ్ళే విధంగా వినూత్న రీతిలో ప్రచారం చేయాలని అన్నారు. చదువుకున్న విద్యార్థుల కళాశాలలో అవగాహన అందించా లని, ప్రైవేటు విద్యాస ంస్థల్లో చదువుకున్న విద్యార్థుల వివరాలు సైతం అందించాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఓటుహక్కు కల్పించే దిశగా పకడ్బందీ చర్యలు తీసుకోవడం జరుగుతుందని తాసిల్దార్ తారా సింగ్ తెలిపారు. తాండూరు మండల పట్టణ వ్యాప్తంగా ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థ ల్లో పని చేస్తున్న సిబ్బంది టీచర్లు ఓటర్లుగా నమోదు చేసుకున్నారా లేదో పరిశీలి ంచాలని, ఓటరుగా నమోదు చేసుకొని పక్షంలో వెంటనే నమోదు చేసి ఓటర్ ఐడి కార్డులు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ రతన్ సింగ్, పంచాయతీ కార్యదర్శిలు బీఎల్వోలు పాల్గొన్నారు.



# పేదబడుగు వర్గాల అభివృద్దే కాంగ్రెస్ లక్ష్యం

## మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రవిందర్

- కాంగ్రెస్ మెనిఫేస్టో తూచ తప్పదు.
- అభివృద్ధి సంక్షేమమే లక్ష్యం.



మర్పల్లి మేజర్‌న్యూస్(డిసెంబర్13)పేదబడుగు వర్గాలఅభివృద్దే కాంగ్రెస్‌ప్రభూత్వ లక్ష్యమని మర్పల్లి మండల పార్టీ అధ్యక్షుడు యు.రవిందర్ పేర్కోన్నారు.గత ప్రభూత్వ హాయంలో ప్రభూత్వానికి ప్రజలకు పొంతన లేకుండా గుడ్డిగానడిచిందని కాంగ్రెస్ ప్రభూత్వం హాయంలో ఓ వైపు అభివృద్ధి మరో వైపు సంక్షేమం చేపడుతూ ముందుకు సాగుతుందని ఆయన తెలిపారు.కాంగ్రెస్ ఇచ్చినమెనిఫెస్టో ప్రకారం ప్రమాన స్వీకారం రోజుననే రెండు పథకాలు అములు చేశారని 100 రోజులలో అన్ని పథకాలు అములు అవుతాయనిఆయన తెలిపారు.కొందరుకావలుచుకొని తప్పుడు ప్రచారం చేస్తున్నారని వాటిని పట్టించుకోవద్దని ఆయనతెలిపారు. విద్యుత్‌కష్టాలుంటూ,పథకాలు రావాలంటే లేనిపోని ప్రణాలికలు తప్పుడు ప్రచారంచేస్తున్నారని ప్రతి పథకం అర్హులైన వారికి వర్థింప చేస్తామని ప్రతి పతకంకు దిశనిర్థేశం ఉంటుందని వాటిని ముందుగానే వివరిస్తారని కాని తప్పుడు ప్రచారాలకులోనుకాకుండా మీసేవల చుట్టూ,తిరుగ వద్దని ఆయన సూచించారు.రెండు లక్షలరూపాయల రుణమాఫి,ఆరు గ్యారంటీలను పకడ్బీందీగా అములు చేయడం జరుగుతుందని వారు తెలిపారు.మన ప్రసాద్‌కుమార్ ఆద్వర్యంలో నియేజకవర్గం అన్ని రంగాలలో అభివృద్ధి జరుగుతుందని ప్రత్యేకంగా మర్పల్లి మండలం అభివృద్దిలో వెనుకంజగా ఉందనీ ప్రత్యేకనిధులచేత అభివృద్ధి చేస్తారని మనమందరము అభివృద్దిలో పాలుపంచుకోవాలని ఆయన తెలిపారు.

# శ్రీశైలానికి కాంగ్రెస్ నాయకుల పాదయాత్ర



శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్తున్న హస్నాబాద్ కాంగ్రెస్ నాయకులు

కొడంగల్ రూరల్, మేజర్ న్యూస్, (డిసెంబరు 13): కొడంగల్ నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందిన ఎ.రేవంత్‌రెడ్డి సీఎం అయితే శ్రీశైలానికి పాదయాత్ర నిర్వహిస్తామని గతంలో కాంగ్రెస్ నాయకులు మొక్కుకున్నారు. ఈ నేపథ్యంలో బుధవారం కొడంగల్ మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామం నుంచి కాంగ్రెస్ పార్టీ నాయకులు భీములు, సంజీవ్, కృష్ణ, నర్సిములు, జావీద్, శ్రీశైలం, సురేశ్, ఆనంద్, గోపి, అనిల్, మహిపాల్‌రెడ్డి, రాజు, శ్రీను, యూనుస్, రవి, ఆనంద్, మదన్‌లు శ్రీశైలానికి పాదయాత్రగా తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు మార్పు కోరుకున్నారని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంతో ఎమ్మెల్యే ఎ.రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావడంతో శ్రీశైలానికి పాదయాత్రగా వెళ్లి మల్లికార్జునస్వామిని దర్శించుకొని మొక్కులు చెల్లించుకోనున్నట్లు తెలిపారు. పాదయాత్రను కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నందారం ప్రశాంత్, ఎండీ.ముస్తాక్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు భాస్కర్, మల్లు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్‌గా

## ప్రసాద్ కుమార్‌కు శుభాకాంక్షలు



స్పీకర్ ప్రసాద్ కుమార్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దృశ్యం

మోమిన్‌పేట్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13)ః తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీస్పీకర్‌గా నూతనంగా నియమితులైె వికారాబాద్ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ స్పీకర్‌గా నామినేషన్ వేసిన సందర్భంగా మోమిన్ పేట్ మండల మాజీ ఎంపీపీ ఓగు మల్లయ్య మర్పల్లి మార్కెట్ కమిటీ మాజీ అధ్యక్షులు నరోత్తం రెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శంకర్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపి సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గతంలో వికారాబాద్ నుండి గెలుపొంది మంత్రిగా పనిచేసిన గడ్డం ప్రసాద్ కుమార్‌ను కాంగ్రెస్ పార్టీ అధిష్టానం తెలంగాణ నూతన అసెంబ్లీ స్పీకర్‌గా నామినేషన్ వేసిన సందర్భంగా అభినందనీయాలు తెలిపారు. గడ్డం ప్రసాద్ కుమార్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నదా పదవులు చేపట్టాలని వారు ఆకాంక్షించారు.

# యాచారం సాధారణ సర్వసభ్య సమావేశం

- కోతుల బారి నుండి ప్రజలను కాపాడండి ● అటవీ శాఖ అధికారులను కోరిన... సర్పంచులు
- గ్రామాలలో బెల్ట్ షావులను ఎత్తివేస్తాం.. ● ఆర్టీసీ బస్సులను పెంచాలి.. ఎంపీపీ కొప్పు సుకన్య డిమాండ్
- గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలి ● సమావేశంలో పాల్గొన్న నేతలు జడ్పిటిసి చిన్నోళ్ల జంగమ్మ. వైస్ ఎంపీపీ శ్రీనివాసరెడ్డి



యాచారం మేజర్ న్యూస్ ( డిసెంబర్ 13) : యాచారం మండలం సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయం లో ఎంపీపీ కొప్పు సుకన్య భాష అధ్యక్షతన తో సమావేశాన్ని ఏర్పాటు చేశారు. బుధవారం అనంతరం సర్వసభ్య సమావేశం లో వ్యవసాధికారి సందీప్ మాట్లాడుతూ రైతుబంధు రాష్ట్ర ప్రభుత్వం రైతులకు బ్యాంక్ ఖాతాలో జమ చేస్తుందని తెలిపారు. ఆగస్టు నుండి ఇప్పటివరకు 19 మంది రైతులు చనిపోయారని గుర్తు చేశారు. వారికి రైతు బీమా ప్రభుత్వం చెల్లించిందని తెలిపారు. మండలంలో మూడు రైతు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయునట్లు జరిగిందన్నారు డి సి ఎం ఎస్ ద్వారా యాచారంలో. ఐకెపి ద్వారా నంది వనపర్తి. చింతపట్లలో ఏర్పాటు చేయడం జరిగింది. వరి ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు న్యాయం జరిగిందన్నారు. యాసింగి కావలసిన ఎరువులు మాల్. పిఎసిఎస్ సొసైటీ బ్యాంకులో రైతులు అందుబాటులో ఉంటాయని తెలిపారు. గ్రామాలలో కోతుల బారి నుండి కాపాడాలని అటవీశాఖ అధికారు లను ఎంపీపీ కొప్పు సుకన్యతో పాటు. సర్పంచులు కోరారు. రైతుల పొలంలో టేకు చెట్లు నరికివేత చట్టపరంగా విరుద్ధమన్నారు. అటవీ శాఖ అధికారులకు ఆన్లైన్లో అప్లై చేసుకోవాలని సూచించారు. లేనియెడల చట్టపరమైన చర్యలు ఉంటాయని అటవీ అధికారులు సర్వసభ్య సమావేశంలో తెలియజేశారు. గ్రామ పంచాయతీల సహకారంతో కోతులను చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. రైతులు బావుల దగ్గర బర్ల షెడ్డు. గొర్రెల షెడ్డు. కోళ్ల పెంపకం షెడ్డు నిర్మాణం చేసుకోవడానికి ఎన్ ఆర్ జి ఎస్ నుండి.70 వేలు నిధులు ఇవ్వడం జరుగుతుంది. గ్రామాల్లో ప్రభుత్వం నిర్ణయం వరకు బెల్టు షావులను ఎత్తివేస్తాం అని ఎక్సైజ్ అధికారులు తెలిపారు. మద్యం అరికట్టాలని ప్రభుత్వం యోచిస్తుందని సమావేశంలో తెలియజేశారు. గ్రామాలలో యువకులు. ప్రజలు మద్యం వల్ల నష్టపోతున్నారని గుర్తు చేశారు. ఆర్టీసీ లో ఉచిత బస్ ప్రయాణం మహిళలకు ఒక వరం లాంటిదని అన్నారు. కానీ ఆర్టీసీ బస్సులు గ్రామాలలో పెంచాలని డిమాండ్ చేశారు. సమయానికి ఆర్టీసీ బస్సులు నడిపితేనే ప్రజలకు నిజమైన రవాణా సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. కాని సర్పంచులు చివరి సర్వసభ్య సమావేశం కానుంది. ప్రజా సమస్యల పైన మాట్లాడడానికి ఇదే చివరి అవకాశం ఉంది. వారు ఉపయోగించుకోకపోవడం అధికారులు ప్రజాప్రతినిధులు చర్చ కొనసాగింది. గర్భిణీలకు పౌష్టిక ఆహారం అందించాలని.. కనీసం నెలకోసారి సమావేశం పెట్టకపోవడం ఎంపీపీ సుకన్య అంగన్వాడీ సూపర్వైజర్లను తప్పుపట్టారు. ఎగ్స్. పిండి పంపిణీ తోపాటు. భోజనం కూడా గర్భిణీలకు అందటట్లు చూడాలని వారిని హెచ్చరించారు. గర్భిణీలకు విషయంలో చాలా పొరపాట్లు ఉన్నాయని ఎంపీపీ మండిపడ్డారు. సర్వసభ సమావేశం సర్పంచులకు ఇదే చివరి సమావేశం ముగింపు పలికారు. ఈ సమావేశంలో ఎంపీటీసీలు సుమతమ్మ. తాండ్ర లక్ష్మమ్మ .మొరుగు శివలీల. కొర్ర జ్యోతి. ఈదులకంటి లక్ష్మీపతి గౌడ్. సర్పంచులు బండిమీద కృష్ణ. మండల భాషయ్య. పెద్దులు. రాజశేఖర్ రెడ్డి. ఎంపీడీవో విజయలక్ష్మి. ఎంపీ ఓ ఉమారాణి. సూపర్డెంట్ శైలజ. వెటర్నరీ డాక్టర్ రేఖ. ఎం ఈ ఓ వెంకట్ రెడ్డి. సెక్రటరీలు. వివిధ శాఖల అధికారులు. తదితరులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించిన బుజ్జిబాబునాయక్



షాద్‌నగర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13) : షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డిని ఫరూఖ్‌నగర్ మాజీ ఎంపీపీ బుజ్జిబాబునాయక్ ఘనంగా సన్మానించారు. షాద్‌నగర్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపుకోసం ప్రతాప్‌రెడ్డి చేసిన కృషి మరువలేనిదని, ఆయన పోరాట పటిమ, ప్రజల్లో తీసుకువచ్చిన చైతన్యం వెరసి షాద్‌నగర్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగిరిందన్నారు. ప్రజాస్వామ్య బద్దంగా ప్రజలందరికీ సుపరిపాలన అందుతుందని, ప్రతాప్‌రెడ్డి రాజకీయంగా ఉన్నతస్థాయిలో మెలగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా గౌడ సంఘం నాయకులు మాజీ ఎమ్మెల్యే ప్రతాప్‌రెడ్డితోపాటు కొత్తూరు మాజీ జెడ్పీటీసీ మామిడి శ్యాంసుందర్‌రెడ్డిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేశంపేట జెడ్పీటీసీ తాండ్ర విశాలశ్రావణ్‌రెడ్డి, నాయకులు సుగుణ, రవినాయక్, మంగ్యానాయక్, ఆనంద్‌నాయక్, తేజనాయక్, దేశ్యానాయక్, కుమార్‌నాయక్, మెగ్యానాయక్, వేణునాయక్, గౌడ సంఘం నాయకులు పోలెపల్లి శ్రీనివాస్‌గౌడ్, రవీందర్‌గౌడ్, నక్కల మల్లేష్‌గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, మారుతిగౌడ్, శ్రీశైలంగౌడ్, విఠల్‌గౌడ్, శేఖర్‌గౌడ్, మల్లేష్‌గౌడ్, అశోక్‌గౌడ్, రాజుగౌడ్, పాల్గొన్నారు.

## డిసిసిబి చైర్మెన్‌ను సన్మానిస్తున్న నాయకులు



తుర్కయంజాల్,మేజర్ న్యూస్( డిసెంబర్13): డీసీసీబీ చైర్మెన్ గా ఎన్నికైన కొత్తకుర్మ సత్తయ్య ను బుధవారం తుర్కయంజాల్ లోని అయాన నివాసంలో తుర్కయంజాల్ మున్సిపాలిటి బీఆర్ఎస్ ఉపాధ్యక్షులు జోన్నడదర్శన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కొండూరు వెంకటేష్ నాయకులు బద్దం వెంకటరెడ్డి, శ్రీనివాసరెడ్డి, దాసరి కృష్ణ రెడ్డి, రాంబాబు, చంద్రశేఖర్ శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదు : ఆర్ఐ విక్రమ్‌రెడ్డి

గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13) : ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే ఉపేక్షించేది లేదని గండిపేట్ మండల ఆర్ఐ విక్రమ్‌రెడ్డి అన్నారు. బుధవారం బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ సర్వే నెంబర్ 62 ప్రభుత్వ స్థలంలో అక్రమంగా చేపట్టిన నిర్మాణాలను రెవెన్యూ అధికారులకు బీజేఎంసీ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఫిర్యాదు చేయడంతో అధికారులు 4 బెస్‌మెంట్, 5 నిర్మాణాలను పూర్తిగా నేలమట్టం చేశారు. దీంతో 60 గజాలలో నిర్మాణాలు చేసుకుంటుంటే అధికారులు పేదోడి ప్రతాపం చూపించడం ఎంత వరకు న్యాయమని, అదే బడాబాబులు కోట్ల రూపాయల ప్రభుత్వ భూములను కబ్జా చేస్తుంటే రెవెన్యూ అధికారులు, ఫిర్యాదు చేసిన నాయకులు ఫిర్యాదులు ఎందుకు చేయడం లేదని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో 60 గజాల నిర్మాణాదారులకు, అధికారులకు వాగ్వాదం చోటుచేసుకుంది. దీంతో నార్సింగి పోలీసులు బందోబస్తు కల్పించారు. స్థానిక ప్రజలు మాత్రం రెవెన్యూ అధికారులు పేదోడిపై జులూం చూపించడం కాదు కోట్ల రూపాయల ప్రభుత్వ భూమిని క బ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు డిమాండ్ చేశారు. ఈ విషయంపై ఆర్ఐ విక్రమ్‌ను సంప్రదించగా సిపి ప్లాట్లలో నిర్మాణాలు చేస్తున్నారని ఫిర్యాదులు రావడంతో ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు కూల్చివేతలు చేశామని తెలిపారు. ఇకపై ఎవరైనా ప్రభుత్వ స్థలాలను కబ్జా చేస్తే సహించేది లేదని, చట్టరిత్యా చర్యలు తీసుకుంటూ క్రిమినల్‌కేసులు పెడతామని పేర్కొన్నారు.



## నేడు అయ్యప్ప స్వామి మహాపడిపూజ



గండిపేట్, మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ బుర్ర మహేందర్‌గౌడ్ తనయుడు కన్నె స్వామి బుర్ర వినయ్‌గౌడ్ ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం 6.30 గంటలకు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మేరకు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలను స్వీకరించాలని పిలుపునిచ్చారు. బండ్లగూడ జాగీర్ ఓల్డ్ గ్రామ పంచాయతీ ఆఫీసు వెనుకాల జానవి ఎన్ క్లేవ్ వ ద్ద నిర్వహించ న ు న్నట్లు వివరించారు.

## ప్రేమ్‌కుమార్ సంస్మరణ సభను విజయవంతం చేయాలి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 13): నేడు జరిగే ప్రేమ్‌కుమార్ సంస్మరణ సభను విజయవంతం చేయాలని ఆలిండియా అంబేద్కర్‌సంఘం జిల్లా అధ్యక్షులు బ్యాగరి ప్రభాకర్ అన్నారు. ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం రంగారెడ్డి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్‌వాది, దళిత ఉద్యమనేత అంబేద్కర్ యువజన సంఘం వ్యవస్థాపకులు ప్రేమ్‌కుమార్ సంస్మరణ సభ కరపత్రాలను బుధవారం విడుదల చేశారు. తెలుగు యూనివర్సిటీ ఆడిటోరియంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘం జాతీయ కో ఆర్డినేటర్ వరుణ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షులు వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో ఎం.ప్రేమ్‌కుమార్ సంస్మరణ సభ ఈనెల 14న సాయంత్రం 5:30 గంటలకు ఉంటుందని తెలిపారు. అన్ని యువజన సంఘాల సభ్యులు, నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు ప్రవీణ్, సభ్యులు శ్రీకాంత్, బిక్షపతి, శ్రీనివాస్, శివకుమార్, స్వామి, కుమార్ తదితరులు ఉన్నారు.

## కేసీఆర్‌ను పరామర్శించిన కాలె యాదయ్య



చేవెళ్ల, మేజర్‌న్యూస్(డిసెంబర్ 13) : హైదరాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను బుధవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య పరామర్శించి ఆరోగ్య బాగోగులు అడిగి తెలుసుకున్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ త్వరగా కోలుకుని ప్రజలకు మరిన్ని సేవలందించేలాభగవంతుడు ఆయనకు ఆశీస్సులు ఇవ్వాలని వేడుకున్నారు.

## బీఆర్ఎస్ పార్టీకి రాజీనామ చేసిన కౌన్సిలర్ కవిత శేఖర్ గౌడ్

తుర్కయంజాల్ ,మేజర్ న్యూస్( డిసెంబర్13): తన వార్డు అభివృద్ధి చేయడమే లక్ష్యంగా బీఆర్ఎస్ ను వీడుతున్నట్లు తుర్కయంజాల్ మున్సిపాలిటి 18 వ వార్డు కౌన్సిలర్ నారని కవిత బుధవారం పత్రిక సమా వేశంలో తెలిపారు. అతి కొద్ది నెలల క్రితమే కాంగ్రెస్ పార్టీ ని వీడి బిఆర్ఎస్ పార్టీలో చేరిన కౌన్సిలర్ నారని కవిత బిఆర్ఎస్ పార్టీకి రాజీనామా చేశారు. మరో రెండు రోజుల్లో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎం ఎల్ ఎ మల్ రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరుతామని తెలిపారు.



# లోక్ అదాలత్ సద్వినియోగం చేసుకోవాలి

● సర్పంచ్ లక్ష్మి ఆనంద్

● ముజాహిద్ పూర్‌లో అవగాహన కార్యక్రమం



గ్రామస్తులకు అవగాహన కల్పిస్తున్న సర్పంచ్ లక్ష్మి ఆనంద్

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః పరిగి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్‌లో ఈనెల 30న జరిగే లోక్ అదాలత్ రాజీ మార్గాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ లక్ష్మి ఆనంద్ అన్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో గ్రామస్తులకు, మోడల్ స్కూల్ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలు వివిధ ఘర్షణల్లో కేసులు నమోదు చేసుకున్నవి, ఇంతవరకు పరిష్కారం కాని ఇతర



పాఠశాలలో అవగాహన కార్యక్రమానికి హాజరైన విద్యార్థులు

కేసులను సైతం రాజీ చేసుకునేందుకు ఇదో మంచి అవకాశమన్నారు. ఎవరూ ప్రతీకారాలకు పోకుండా సమస్యలను సామరస్యంగా పరిష్కరించు కోవాలని సూచించారు. స్నేహభావంతో మెలగడానికి ఈ అదాలత్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఈ లోకదాలత్‌లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా ముసివేసెందుకు అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ చంద్రభూపాల్ రావు, వార్డ్ సభ్యులు గుండ బాలకృష్ణయ్య, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, న్యాయవాదులు నరసింహారావు, నరేంద్ర యాదవ్, యాదయ్య యాదవ్, శివారెడ్డి, గౌస్ పాషా, కోర్టు స్టాఫ్ మోహన్, గ్రామస్తులు బోయిని భీమయ్య, చిట్టయ్య, యాదయ్య, స్కూల్స్ విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# యంనంపేట్ రంగనాయక వెంకటేశ్వర స్వామి ఆలయంలో వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై సమిక్షా



సమావేశంలో మాట్లాడుతున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(డిసెంబర్ 13) : యంనంపేట్ శ్రీ భూనీల సమేత రంగనాయక స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయంలో రానున్న వైకుంఠ ఏకాదశి పండగ సందర్భంగా భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కావాల్సిన ఏర్పాటు ముమ్మరం చేయాలని చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి సూచించారు. పోచారం మున్సిపాలిటీ పరిధి యంనంపేట్ శ్రీ భూనీల సమేత రంగనాయక స్వామి వెంకటేశ్వర స్వామి ఆలయం ఆవరణంలో దేవాదాయ శాఖ ఏఓ భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో చైర్మన్ పాల్గొని మాట్లాడుతూ ఈ నెల 23న వైకుంఠ ఏకాదశి పండగ సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా బారికేడ్లు, తాగునీరు, మరుగుదొడ్లు, తదితర సౌకర్యాలు కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కమిషనర్ వేమన రెడ్డి, నాయకులు నర్రి కాశయ్య, పోలగోని రాజేష్ గౌడ్, మిసాల రాజేష్, బొక్క బుచ్చిరెడ్డి, రేగు శివలింగం, రవికాంత్, అశోక్, సగ్గు రవిందర్, చంద్రారెడ్డి, రామకృష్ణ చారీ, శ్రీనివాస్, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలులో గోల్‌మాల్

★ రైతుల పొట్టగొడుతున్న డిసిఎంఎస్ సిబ్బంది



ధాన్యాన్ని తూకం చేస్తున్న దృశ్యం

తాండూర్ రూరల్ మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః ఎండనక వాననక పంట పండించి లాభము లేకపోయినా కుటుంబాన్ని పోషించుకునేందుకు రైతులు పంటలు పండించి అమ్మబోతే డిసిఎంఎస్ సిబ్బంది రైతుల పొట్టగొడుతున్నారు. ప్రభుత్వం నియమించిన డిసిఎంఎస్, సిబ్బంది రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు. అయితే ప్రభుత్వ నియమాల నిబంధనల ప్రకారం ఒక్క బస్తాలు 40 కేజీల వడ్లను రైతుల నుండి తీసుకోవాలి. కాని రైతుల నుండి ఏకంగా 42 కిలోల 200 గ్రాముల వడ్లను తూకంలో కొలిసి తీసుకుంటున్నారు. బుధవారం తాండూరు మండల పరిధిలోని గోనూరు గ్రామంలో డీసీఎంఎస్ కార్యాలయ సిబ్బంది ఈ వ్యవహారం నడిపిస్తున్నారు. ఈ విషయంపై 42 కిలోల 200 గ్రాముల వడ్లను తూకం చేస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులను ప్రశ్నిస్తే తాలు, తరుగు పేరిట కొంత ధాన్యం పోగా, మిగతా ధాన్యం 40 కిలోల కిందికి వస్తాయని సమాదానం ఇస్తున్నట్లు రైతులు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. వీరిపై ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేస్తామని రైతులు పేర్కొన్నారు.

# మహా శివుని ఆశిస్సులతో కేసీఆర్ త్వరగా కోలుకోవాలి

★ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్



ప్రత్యేక పూజలు చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆనంద్

ధారూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః కెసిఆర్ కోలుకోవాలని మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మహాశివునికి పూజలు నిర్వహించారు.బుధవారం మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ మండల పరిధిలోని ఎబ్బానూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీకాంత్ రెడ్డి,బీఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి గ్రామంలోని హనుమాన్, శివాలయ దేవాలయంలో శివునికి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శివుడి అనుగ్రహంతో కెసిఆర్ త్వరగా కోలుకోవాలని ఆ దేవున్ని ప్రార్థించానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్, సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,చిన్నయ్య గౌడ్,బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి,గ్రామ నాయకులు శ్రీనివాస్ గౌడ్ రామచంద్రయ్య,గోపాల్ రెడ్డి, ప్రశాంత్, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛందంగా వాటర్ ఫిల్టర్ డోనేషన్



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః భోగారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు త్రాగు సమస్యను పరిష్కరించేందుకు కో అప్షన్ సభ్యులు డబ్బి నర్సింహారెడ్డి స్వచ్ఛందంగా ముందుకువచ్చారు. పేద విద్యార్థులకు పాఠశాల్లో తాగునీరు సరిగ్గా లేక ఇబ్బందులు పడుతున్నారని పాఠశాల హెడ్ మాస్టర్ డబ్బి నర్సింహారెడ్డి దృష్టికి తీసుకువచ్చారు. పరిస్థితి ని గమనించిన ఆయన స్పందించి వెంటనే తన సొంత డబ్బులుతో వాటర్ ఫిల్టర్ను స్వచ్ఛందంగా డొనేట్ చేసి బుధవారం ప్రారంభించారు. ఈ మేరకు ఆయనకు పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో లో పడమటి నర్సింహా రెడ్డి, ఉపాధ్యాయులు, గ్రామ బిఆర్ఎస్ నాయకులు, గ్రామ ప్రజలు విద్యార్థులు పాల్గొన్నారు.

# రక్తదానం ప్రాణదానంతో సమానం

సంస్కృతి కళాశాల డైరక్టర్ డా.ఎం.రమాకాంత్‌రెడ్డి



ఘట్‌కేసర్, మేజర్‌న్యూస్(డిసెంబర్, 13): రక్తదానం ప్రాణదానంతో సమానమని సంస్కృతి గ్రూప్ ఆఫ్ కళాశాల డైరక్టర్ డాక్టర్ మల్లాది రమాకాంత్‌రెడ్డి అన్నారు. ఘట్‌కేసర్ మున్సిపాలిటీ పరిధిలోని కొండాపూర్‌లో గల సంస్కృతి గ్రూప్ ఆఫ్ కళాశాల ప్రాంగణంలో కళాశాల ఆధ్వర్యంలో లయన్స్‌క్లబ్ సహకారంతో బుధవారం రక్తదానం శిబిరం నిర్వహించారు. ఈ రక్తదాన శిబిరంను రమాకాంత్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడుతూ సామాజిక బాధ్యత-మానవతా దృక్పథం పట్ల సమాజ అంకితభావానికి కళాశాల నిదర్శంగా నిలుస్తుందన్నారు. రక్తం లేక ఎంతో మంది ఇబ్బంది పడుతుంటారని, సరైన సమయంలో రక్తం ఎక్కించగలిగితే ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో మొదటి గంటలో రక్తం ఇవ్వగలిగితే చాలా వరకు ప్రాణాలను కాపాడచ్చని పేర్కొన్నారు. సమాజంలో అర్ధవంతమైన మార్పు తీసుకురావాలనే కళాశాల అంకితభావానికి ఈ కార్యక్రమం నిదర్శనమని అన్నారు. 200 యూనిట్ల రక్తాన్ని ఉత్సాహవంతులైన విద్యార్థులు దానం చేసి సమాజ సంక్షేమం పట్ల తమ నిబద్ధతను చాటుకున్నారని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల పిన్సిపాల్ డాక్టర్ ఉదయ్‌కిరణ్, ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ లక్ష్మి పాల్గొన్నారు.

# విద్యార్థిని విద్యార్థులకు లోక్ అదాలపై అవగాహన సదస్సు

● లోక్ అదాలకు సద్వినియోగం చేసుకోవాలి

● ముజాహిద్ పూర్ సర్పంచ్ లక్ష్మి ఆనంద్



న్యాయవాదులతో సర్పంచ్ లక్ష్మి ఆనంద్

కుల్కచర్ల మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః క్షణికావేశంలో గొడవలు పడి కోర్టు చుట్టూ తిరుగుతూ విలువైన సమయాన్ని వృధా చేసుకోవద్దని సర్పంచ్ లక్ష్మి ఆనంద్ తెలిపారు. మండల పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామంలో పరిగి జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ లో 30 తారీఖున మెగాలోక్ అదాలత్ గురించిమోడల్ స్కూల్‌లో విద్యార్థిని, విద్యార్థులకుఅవగాహన కల్పించారు. అవగాహన సదస్సులో ముఖ్య పాల్గొని ఆమె మాట్లాడుతూ... చిన్న చిన్న విషయాలకు గొడవలు పడి కోర్టులచుట్టూ తిరుగుతూ టైంవేస్ట్ చేసుకుంటూ డబ్బులు ఖర్చు చేసుకుంటూ ఇబ్బంది పడుతున్నటువంటి వారికి మెగాలోక్ అదాలత్ కాంప్రమైజ్ గురించి ఒక అవకాశం కోర్టువాళ్లు కల్పించడం జరిగింది ఇలాంటి అవకాశాన్ని కొట్లాడుకున్నటువంటి ఇరు వర్గాల వాళ్లు 30 తారీఖున కాంప్రమైజ్ చేసుకోవాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ చంద్ర భూపాల్ రావు, వార్డ్ మెంబర్ గుండ బాలకృష్ణయ్య,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ భాగ్యలక్ష్మి, న్యాయవాదులు నరేంద్ర యాదవ్, యాదయ్యయాదవ్, శివారెడ్డి, గౌస్ పాషా, కోర్టు స్టాఫ్ మోహన్, గ్రామస్తులు బోయిని భీమయ్య, యాదయ్య స్కూల్ విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి కౌన్సిలర్ మాలె గాయత్రి లక్ష్మణ్

## కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన ఎమ్మెల్యే, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ రూరల్,మేజర్‌న్యూస్ (డిసెంబర్ 13)ః వికారాబాద్ మున్సిపల్ 31వ వార్డు కౌన్సిలర్ మాలె గాయత్రి లక్ష్మణ్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. బుధవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల రమేష్ ఆద్వర్యంలో నగరంలోని ఎమ్మెల్యే, అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ నివాసంలో కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ మేరకు గతంలో బీఆర్ఎస్ పార్టీలో క్రియాశీలకంగా వ్యవహరించి పార్టీ పటిష్టానికి విశేష కృషి చేసిన కౌన్సిలర్ మాలె గాయత్రి లక్ష్మణ్ బీఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు దీపు, రాజశేఖర్ పాల్గొన్నారు.

# కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి పెండింగులో ఉన్న అభివృద్ధి పనులపై వినతి

- ఓడినా గెలిచినా ప్రజల కొరకే నా పోరాటం.. నా ఆరాటం...
- బిజెపి మేడ్చల్ అసెంబ్లీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి



కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

ఘట్కేసర్, మేజర్ న్యూస్( డిసెంబర్ 13)ః మేడ్చల్ నియోజక వర్గంలో పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనుల విషయం పై మేడ్చల్ అసెంబ్లీ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ని కలసి వినతి పత్రం అంద జేశారు. బుధవారంమేడ్చల్ నియోజకవర్గ దీర్ఘకాలిక సమస్యలు - అభివృద్ధి పనులపై ముందుకు సాగుతున్న బిజెపి మేడ్చల్ నియోజకవర్గ అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి,గత నెలలో హోరాహోరీగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బాగంగా వివిధ ప్రాంతాల్లో పర్యటించిన ఆయన తన దృష్టికి వచ్చిన సమస్యలపై కేంద్ర ప్రభుత్వం పరిధిలోని అంశాలను,బుధవారం ఢిల్లీ పర్యటనలో భాగంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మరియు పలు శాఖల మంత్రులను, అధికారుల ని కలిసి లేఖల ద్వారా ఆయా సమస్యలు మరియు పనుల విషయంపై వివరించి నియోజకవర్గ అభివృద్ధికి సహకరించాలని కోరడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన అనేక ఏళ్లుగా పెండింగ్లో ఉన్న మేడ్చల్,గుండ్లపోచంపల్లి,ఘట్కేసర్ రైల్వే బ్రిడ్జి ల గురించి,జాతీయ రహదారుల పరిధిలోని అంశమైన ఉప్పల్ నారపల్లి ఫ్లై ఓవర్ నిర్మాణాల్లో గతంలోని రాష్ట్ర ప్రభుత్వం యొక్క నిర్లక్ష్యం వల్ల జరిగిన జాప్యాన్ని వివరించి ఆయా నిర్మాణాలను త్వరిత గతిన పూర్తి చేయడానికి సహకరించాలని, నియోజకవర్గంలో పెద్ద ఎత్తున పట్టణ ప్రాంతంగా ఉన్న మున్సిపాలిటీలలో కొన్నింటిని అమృత్ పథకంలో చేర్చి నిదులు మంజూరు చేసే విషయం, నియోజకవర్గ ప్రజలను స్వయం ఉపాధి విషయంలో కేంద్ర ప్రాయోజిత పథకం ఒక జిల్లా ఒక ఉత్పత్తిలో పరిశ్రమల ఏర్పాటు కొరకు,కేంద్ర ప్రభుత్వ నియోజకవర్గ పరిధిలో మంజూరు చేసిన ప్రధాన మంత్రి ఆవాస్ యోజన ఇళ్లను రాజకీయ ప్రయోజనాల కొరకు పక్క నియోజకవర్గాలకు కేటాయించిన అంశంపై స్థానిక ప్రజలకు న్యాయం చేకూర్చేలా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించేలా చర్యలు తీసుకోవడం,కీసర గుట్ట ఆలయాన్ని ప్రషాద్ పథకంలో చేర్చే అంశం పరిశీలన,మరియు శామీర్ పెట్ పెద్ద చెరువును పర్యాటక కేంద్రంగా మార్చేందుకు నిధులు మంజూరు చేయాలని ఆయన లేఖలో కోరడం జరిగింది,ఆయా శాఖల అధికారుల నుండి సానుకూల స్పందన లభించింది అని ఆయన పేర్కొన్నారు.

# మాజీ మంత్రి మల్లారెడ్డిపై కేసు నమోదు

## గిరిజన భూములు కబ్జా చేశారని మల్లారెడ్డిపై ఫిర్యాదు



షామిర్ పేట మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః మాజీ మంత్రి మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డిపై షామిర్ పేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయ్యింది.గిరిజనుల భూములు కబ్జా చేశారని ఫిర్యాదు వచ్చిన నేపథ్యంలో మేడ్చల్ నియోజక వర్గం, శామీర్పేట్ పోలీస్స్టేషన్లో మల్లారెడ్డిపై పోలీసులు ఎస్సీ, ఎస్టీ, అట్రాసిటీ కేసు నమోదు చేశారు. 47 ఎకరాలు కబ్జా చేశారని ఫిర్యాదులో బాధితులు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో రాత్రికి రాత్రే రిజిస్ట్రేషన్ చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ క్రమంలో ఎమ్మార్వో తో పాటు మల్లారెడ్డిపై ఫిర్యాదు రావడంతో నాలుగు సెక్షన్ల కింద పోలీసులు కేసులు నమోదు చేశారు. మల్లారెడ్డితో పాటు అతని అనుచరులు 9 మందిపై 420 చీటింగ్ కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు అయ్యింది. శామీర్పేట్ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం... మేడ్చల్ మల్కాజిరి జిల్లా మూడు చింతలపల్లి మండలంలోని కేశవరం గ్రామంలోని సర్వేనెంబర్ 33, 34, 35లో గల 47 ఎకరాల 18 గుటల ఎస్టీ (లంబాడీల) వారసత్వ భూమిని మాజీ మంత్రి చామకూర మల్లారెడ్డి, అతని బినామీ అనుచరులు 9 మంది అక్రమంగా కబ్జా చేసి, కుట్రతో మోసగించి భూమిని కాజేశారని శామీర్పేట పోలీస్స్టేషన్లో ఫిర్యాదు నమోదు అయ్యింది. విచారణ చేపట్టిన పోలీసులు మాజీ మంత్రి, అతని అనుచరులు, మల్లారెడ్డి సమీప బంధువు శ్రీనివాస్ రెడ్డి, కేశవాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ భర్త గోనె హరి మోహన్ రెడ్డి, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా (డిసిఏంఎస్)జిల్లా సహకార సంఘం వైస్ చైర్మన్ రామిడి మధుకర్ రెడ్డి, శివుడు, స్నేహ రామిరెడ్డి, రామిడి లక్ష్మమ్మ, రామిడి నేహా రెడ్డిలపై శామీర్పేట్ పోలీస్ స్టేషన్లో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, 420 చీటీంగ్ కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# అన్నదాతను సత్కరించిన అయ్యప్పమాలధారణ భక్తులు



అన్నదాతను సత్కరిస్తున్న అయ్యప్ప మాలధారణ భక్తులు

నందిగామ, మేజర్న్యూస్ (డిసెంబర్ 13):
నందిగామ మండల కేంద్రం సమీపంలోని అయ్యప్ప దేవాలయంలో మాలధారణ భక్తులచే నిత్యపూజలు వైభవంగా కొనసాగుతున్నాయి. మాలధారణ భక్తులకు అన్నదాన కార్యక్రమంలో భాగంగా బుధ వారం కొత్తూరు మండలం పెంజర్ల గ్రామానికి చెందిన మామిడి యుగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అంతకుముందు మాలధారణ భక్తులతో కలిసి యుగేందర్రెడ్డి అయ్యప్పస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో మాలధారణ భక్తులు మామిడి యుగేందర్రెడ్డిని పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అన్నదాన కమిటీ సభ్యులు మాధారం నర్సింహులు, దేపల్లి అశోక్గౌడ్, బంటారపు జంగయ్యగౌడ్, తుమ్మల నర్సింహులు యాదవ్, బంటారం సుదర్శన్ గౌడ్, అయ్యప్ప గురుస్వాములు, స్వాములు లింగంగౌడ్, మల్లేష్ యాదవ్, శేఖర్అప్ప, శివకుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# పీజీ, పీహెచ్‌డీ కౌన్సిలింగ్ ప్రారంభం



రాజేంద్రనగర్, మేజర్ న్యూస్ ( డిసెంబర్ 13):2023-24 విద్యా సంవత్సరానికి సంబంధించి పీజీ,పీ హెచ్‌డీ కోర్సుల్లో ప్రవేశాల కోసం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణా రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో బుధవారం కౌన్సిలింగ్ ప్రారంభం అయింది. రిజిస్ట్రార్ ఎం.వెంకట రమణ ప్రారంభించారు.ఈ నెల 15,16, 18 తేదీలలోనూఈ కౌన్సిలింగ్ కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో పీజీ స్టడీస్ డీన్ డా. అనిత, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ డా. శ్రవణ్ కుమార్ పాల్గొన్నారు.

# బొమ్మరాసిపేటలో బోర్ వేయించిన దాత

★ అన్నయ్యగారి లక్ష్మారెడ్డి



శామీర్పేట, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః
ఇందిరమ్మ కాలనీలలో గృహ అవసరాలకు నీటి కొరత ఉందని కాలనీ ప్రజలు తెలపగా తక్షణమే స్పందించి బోర్ వేయించి,మోటార్ బిగించన దాత అన్నయ్య గారి లక్ష్మారెడ్డికి కాలనీ వాసులు ధన్యవాదాలు తెలిపారు. దాత లక్ష్మా రెడ్డి మాట్లాడుతూ... ప్రజా సేవ చేయడం తనకెంతో ఎంతో సంతృప్తిగా ఉందని, మున్ముందు మెరెన్నో సేవ కార్యక్రమాలతో ముందుకెళ్తానని పేర్కొన్నారు.

## కార్తీక మాసం హుండీ ఆదాయం

# 1కోటి 6లక్షల 71వేల 839



కీసర, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః కీసరగుట్ట శ్రీ శివదుర్గ భవాని రామలింగేశ్వర స్వామి కార్తీకమాసం హుండీ ఆదాయం లెక్కించారు. బుధవారం ఆలయ మహా మండపంలో చైర్మన్ తటాకం రమేష్ శర్మ ఆధ్వర్యంలో లెక్కించిన హుండీ ఆదాయం మొత్తంగా 1కోటి 6లక్షల 71 వేల 839 వచ్చింది. కార్తీకమసోత్సవములు గత నెల 14 నుండి మొదలై ఈ నెల 12న ముగిసిన విషయం తెలిసిందే. నెల రోజుల ఆదాయములో దర్శనం టిక్కెట్ల ద్వారా రూ.83,93, 603.00, హుండీల ద్వారా ఆదాయము రూ.22,78, 236.00 కాగా మొత్తంగా ఆదాయము రూ.1,06,71,839.00 వచ్చినట్లు ఆలయ ఈవో తెలిపారు.

# కరెంట్ తీగలు తగిలి గడ్డివాము దగ్ధం



దగ్ధం అవుతున్న గడ్డివాము

చౌడపూర్, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః ప్రమాదవశాత్తు కరెంట్ తీగలు తగిలి గడ్డివాము దగ్ధం అయినా సంఘటన చౌడపూర్ మండల పరిధిలో మరికల్ అనుబంధ గ్రామం అంతంపల్లిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం..మరికల్ గ్రామానికి చెందిన బండ మహేష్ అనే వ్యక్తి తన పశువుల కోసం కటికే వెంకటేష్ దగ్గర వరిగడ్డి కొనుగోలు చేసి అతని పొలం నుంచి ట్రాక్టర్లో తరలిస్తుండగా అంతంపల్లి గ్రామ ఊరి చివరిలో ఉన్న కరెంటు తీగలు ప్రమాదవస్తు గడ్డికి తగిలి మంటలు చిలరేగడం జరిగింది. ఈ ప్రమాదంలో గడ్డివాము పూర్తిగా దగ్ధం అయింది. సుమారుగా 20వేల రూపాయల నష్టం వాటిల్లినట్లు రైతు మహేష్ వాపోయాడు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం అందించాలని వేడుకొన్నాడు.

# పేద కుటుంబానికి చేయూత



మణికొండ, మేజర్ న్యూస్ (డిసెంబర్ 13)ః
మణికొండ మున్సిపల్లోని చిత్రపురి కాలనీ ఈ డబ్ల్యూ ఎస్ నివాసి అయిన కె.ఎల్.కుమార్ నాయుడు నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పోందుతూ మరణించడం జరిగింది. వారి కుటుంబ సభ్యులు మితిన్ మరియు ఓనర్ వెల్ఫేర్ ప్రధాన కార్యదర్శి రమణ మూర్తిలు కలిసి ఆసుపత్రి ఖర్చులు కట్టలేని పరిస్థితిలో ఆ కుటుంబం ఉందని స్థానిక కౌన్సిలర్లు హైమాంజలి అనిల్ కుమార్, వసంత్రావు చౌహన్లకు వివరించగా బుధవారం రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాశ్గౌడ్ని కలిసి కె ఎల్ నాయుడు పార్థివ దేహాన్ని ఆసుపత్రి నుండి ఇప్పించాలని కొరగా ఎమ్మెల్యే నిమ్స్ ఆసుపత్రి డైరెక్టర్తో మాట్లాడి లెటర్ ఎల్ ఓసి లెటర్ ఆసుపత్రికి ఇచ్చి కె ఎల్ నాయుడు పార్థివ దే హాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు ఎమ్మెల్యేకి ధన్యవాదాలు తెలిపారు.